


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు 07

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్






2లో



పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన

## వీరవనిత చాకలి ఐలమ్మ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో

## జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నూతన ప్రభుత్వ ఆసుపత్రి

## నిర్మాణానికి శంకుస్థాపన

**ముధోల్,సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

బాసరలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొన్నారు.సుమారు రూ. 5.75 కోట్ల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆసుపత్రి పూర్తయితే బాసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మంత్రి జూపల్లి భారీ వర్షాల వల్ల బాసర పరిసరాల్లో నష్టపోయిన పంట చేనులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట వివరాలు, పెట్టుబడి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు తప్పక నష్టపరిహారం అందజేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వివరాలు, నివేదికలు త్వరితగతిన అందజేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్, డీఎంహెచ్వో రాజేందర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

నవజాత శిశు మరణాలపై

## సమీక్ష సమావేశం



2లో

విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో

## గురువుల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



2లో

## నిర్మాణ పనులు

మరింత వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, హాజీపూర్ మండలం గుడిపేటలో



నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ బాషా, ఈ.ఈ. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకుని

## ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలి

- రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ- ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**



ఆదిలాబాద్ గ్రామీణ మండలం పోలీస్ స్టేషన్ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసే సిబ్బంది విధులను పరిశీలించారు. మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత ఉంచుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహనాల కు సంబంధించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, వాటికి సంబంధించిన సూచనలు తెలియజేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించే దిశగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలని సూచించారు. విపిఓ విధానాన్ని తప్పకుండా అమలు చేయాలని వారంలో రెండుసార్లు గ్రామాలను సందర్శిస్తూ గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పూర్తి సమాచారాన్ని ( మిగితా..2లో )

సింగరేణి బెల్లంపల్లి ఏరియాలో

## పర్యటించిన డైరెక్టర్ పి.పి.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియాలో డైరెక్టర్ బుధవారం వెంకటేశ్వర్లు (డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ ) బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డితో కలిసి బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. ఖైరిగుర ఓసీ వద్ద పని స్థలాలను తనిఖీ చేశారు. బొగ్గు నిల్వలు, వర్షాలు కురుస్తున్నందున తీసుకోబోయే ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. వర్షపు నీటిని త్వరగా తొలగించాలని అన్నారు. ఉత్పత్తి, ఉత్పదకత,రవాణా



విషయంలో ఏరియా అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇటీవలే కురిసిన వర్షం కారణంగా పావురాల గుట్ట వద్ద దెబ్బతిన్న రోడ్డును పరిశీలించారు. మరమ్మతులు త్వరగా చేయాలనీ అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్నివిభాగాల అధిపతులతో సమావేశం నిర్వహించారు. గోలేటి ఉపరితల గని పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఖైరిగుర పిఓ మచ్చగిరి నరేందర్, ఎస్ఓ టు జిఎం కె.రాజమల్లు, ఏరియా ఇంజినీర్ కృష్ణ మూర్తి, గోలేటి ఓసి పిఓ ఉమాకాంత్, డీజీఎం (సివిల్) ఎస్.కె మధీనా బాషా,మేనేజర్‌శంకర్ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన

# వీరవనిత చాకలి ఐలమ్మ

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**







**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

తెలంగాణ సాయుధ, భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిందని, సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు. తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల, ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో

# జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి సమన్వయంతో కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలకు ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, రజక సంఘం, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి అని, ఐలమ్మ చూపిన ధైర్యం ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మను స్మరిస్తూ కమ్యూనిటీ హాల్, చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, జిల్లా రజక సంఘం అధ్యక్షులు కడతల మల్లయ్య, సంఘ ప్రతినిధులు కొండపల్లి భూమయ్య, రాజేందర్, బి.సి. సంక్షేమ సంఘం ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశు మరణాలపై సమీక్ష సమావేశం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 10 మేజర్ న్యూస్**

క్యాంప్ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఇటీవల నమోదైన నవజాత శిశు మరణాలపై



వివరాలు సేకరించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులు హాజరై నివేదికలు సమర్పించారు. ఈ సందర్భంగా ఐసీఎంఆర్ టీమ్ ఐసిఎంఆర్ సంకల్ప పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.జిల్లా కలెక్టర్ తల్లీ శిశు ఆరోగ్య సంరక్షణపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు.తగిన సమయానికి వైద్య సేవలు అందించడం, సక్రమమైన గర్భస్థ శిశు పర్యవేక్షణ, ప్రసూతి సేవల్లో నాణ్యత మెరుగుపరచడం ద్వారా ఈ మరణాలను తగ్గించవచ్చు" అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచనలు చేశారు.జిల్లాలో ఒక అంకెల శిశు మరణాలను సాధించేందుకు కార్యక్రమ అమలు పర్యవేక్షణను బలోపేతం చేయాలని 15 నుండి 10 కన్నా తక్కువకు శిశు మరణాలను తగ్గించేందుకు. దీని కోసం మరింత సమర్థవంతమైన వ్యూహాలు అవసరం అని పేర్కొన్నారు.జిల్లాలో పి యం జన్మన్ మొబైల్ యూనిట్లు, జనని వేటింగ్ రూమ్స్, నర్సులు%-%మిడ్‌వైఫ్స్‌కి ప్రత్యేక శిక్షణ, నిలోఫర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెంటరింగ్ ప్రోగ్రాం వంటి చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు ఈ సమీక్షల్లో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ను వినియోగించుకుని ఎక్కువ కేసుల రాజీకి కృషి చేయాలి

**- రూరల్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ- ఎస్పీ అఖిల్ మహాజన్**

మొదటి పేజీ తరువాయి..

ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. గ్రామీణ మండలం లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న నిర్వహిస్తూ వాహనాల ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీ కుదురుచుకుంటున్న వారిని సంప్రదించి న్యాయబద్ధంగా రాజీ కుదుర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను 5యస్ విధానాన్ని అమలు చేసి ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి సమయాలలో గస్తీ నిర్వహిస్తూ ఆర్థిక నేరాలను అరికట్టే దిశగా సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్ ఐ వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో

# గురువుల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి హాజరై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థులతో ముడిపడి ఉందని, విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఒక అధికారిగా సమాజంలో మార్పు చేయలేనిది ఉపాధ్యాయులు చేయగలరని తెలిపారు. జిల్లాలో భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా మారుమూల గ్రామాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలలో అనేక మౌలిక వసతులు కల్పిస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 10 వ తరగతి వార్షిక ఫలితాలలో పురోగతి సాధించాలని, పాఠశాలలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన 4 మంది పి.జి. ప్రధానోపాధ్యాయులు, 22 మంది స్కూల్ అసిస్టెంట్లు, 14 మంది ఎస్.జి.టి. లు, 3 కస్తూరిబా గాంధీ విద్యాలయాల ఉపాధ్యాయులు, 2 ఈ.ఆర్.పి. లు, 13 గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఉదయ్ బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ చరిత్ర ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

**తలమడుగు సెప్టెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్:**



భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను దేశానికి చాటిన స్త్రీ శక్తి వీర వనిత చాకలి ఐలమ్మ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని రజక సంఘం నాయకులు నరేష్ ఆశన్నలు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని, రుయ్యాడి గ్రామంలో గల చాకలి ఐలమ్మ విగ్రహాలకు మరియు ఆయా గ్రామాల లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పించడం జరిగింది. నేటి మహిళలు ప్రశ్నించే తత్వాన్ని చాకలి ఐలమ్మ చేసిన పోరాట ప్రతిమను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతారెడ్డి, మాజీ ఎంపీటీసీ చంటి, శ్రీనివాసరెడ్డి, రజక సంఘం నాయకులు లింగన్న, పోచ్చయ్య, ఆశన్న ,విజయ్, స్వామి ,లింగన్న ,దత్తు, స్వామి రెడ్డి, శంకర్ ,దర్ము గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రాయిగూడలో ఆశ్రమ పాఠశాలలో మెడికల్ క్యాంప్

**సిరికొండ, సెప్టెంబర్ 9 సూర్య మేజర్ న్యూస్**



స్థానిక ఆశ్రమ పాఠశాలలో వైద్యాధికారుల ఆధ్వర్యంలో మంగళవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. వర్షాకాలంలో రోగులు అధికంగా వచ్చే అవకాశముందని, గ్రామాలు మరియు పాఠశాలల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ క్యాంపులో ఏఎన్ఎం సుశీల, జారుబాయి, గంగాధర్, మహేష్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చింతలమానేపల్లి,సెప్టెంబర్10,సూర్య మేజర్ న్యూస్:** మండలంకు నూతనంగా వచ్చిన తహసిల్దార్ వెంకటేశ్వర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పుల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బల్లరపు రాజన్న, తొంబ్రే పోషన్న, జాడి ఆకాష్, ఇప్ప శంకర్, టిఆర్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శి జుమిడి సాగర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంతోష్, నగేష్ ప్రకాష్, రేషన్ డీలర్స్, బికారి నారాయణ, మస్తాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**లక్షెట్టిపేట్ ,సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :** 2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్‌ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక కాస్టింగ్ పై వివిధ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, ఎంజెరేగ్స్ చట్టం ప్రకారం, వరద ప్రభావిత భూముల పునరుద్ధరణకు అనుమతించబడిన



పనుల్ని చేపట్టేందుకు పిఆర్ & ఆర్డి శాఖ ప్రత్యేక సూచనల మేరకు జిల్లా పాలనాధికారి రాజర్షి షా బుధవారం ఇసుక కాస్టింగ్ పై గూగుల్ మీట్ ద్వారా సీఈఓ జడ్పీ ,డిఆర్డిఓ డీపీవో, ఎంపీడీఓ, ఎంపీవో, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలు, ఎంజెరేగ్స్ చట్టం ప్రకారం, ఇటీవల 2025 ఆగస్టు-సెప్టెంబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా చోటు చేసుకున్న భారీ వర్షాలు, వరదల కారణంగా సాగుకు ఇబ్బంది కలిగిన భూముల పునరుద్ధరణ కోసం అనుమతించబడిన పనులను చేపట్టేందుకు ప్రాథమిక చర్యల నేపథ్యంలో,ఇసుక కాస్టింగ్,భూముల పునరుద్ధరణలో అనుసరించవలసిన మార్గదర్శకాలను అధికారులు సమగ్రంగా పాటించాలని సూచించారు., వరద ప్రభావిత రైతుల భూముల్లో బీడు/వ్యర్థ భూముల అభివృద్ధి, ఇసుక తొలగింపు, చదును చేయడం, ఆకృతి చేయడం వంటి పనులు ఎంజెరేగ్స్ కింద అనుమతించబడిన కార్యక్రమాలుగా చేపట్టాలన్నారు, వ్యవసాయ శాఖ ధృవీకరణతో లబ్ధిదారుల జాబితాలు, భూ వివరాలు, సర్వే నంబర్లు తగిన విధంగా సిద్ధం చేయాలని ఆదేశించారు.ప్రీ-మెజర్‌మెంట్స్, సంయుక్త తనిఖీలు, గ్రామసభ ఆమోదాలు వంటి ప్రక్రియలు వేగవంతం చేయాలని తెలిపారు, రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌కు సమయానికి సాగు ప్రారంభించేందుకు వీలుగా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యకలాపాల అమలులో అర్హులైన రైతులకు మద్దతు ఇవ్వడం, భూమి ఉత్పాదకతను పునరుద్ధరించడం, జీవనోపాధి భద్రతను నిర్ధారించడం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు వర్షభాదిత ప్రాంతాల్లో రైతులు మళ్లీ సాగు చేసుకునేలా సాంకేతికంగా పరిపాలనా పరంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.వరదల కారణంగా ఇసుక మేటలతో నిండిపోయిన భూముల పునరుద్ధరణలోఅదిలాబాద్ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా పలు మండలాల్లో పంట భూములు ఇసుకతో నిండిపోవడం, భూమి కోతకు గురవడం, ఇసుక మేటలు ఏర్పడడం వంటి సమస్యలు చోటుచేసుకున్నాయి. రైతులకు కలిగిన నష్టాన్ని నివారించేందుకు, భూములను మళ్లీ సాగుకు అనుకూలంగా మార్చేందుకు ఇసుక ల్యాండ్ డెవలప్‌మెంట్ పనులు ఎంజెరేగ్స్ నిబంధనల ప్రకారం చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. అదిలాబాద్ రూరల్, భోరజ్, జైనత్, గుడిహత్నూర్, ఇచ్చోడ, సిరికొండ, నేరడిగొండ మండలాల్లో పరిమాణాన్ని అంచనా వేయడానికి (ప్రీ మెజర్‌మెంట్స్) వ్యవసాయ అధికారితో పాటు ఎంపీడీఓ, ఏపీఓ,.ఈఈసీ,టి ఏ సంయుక్త తనిఖీని నిర్వహించాలని ఈ నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఉమ్మడి తనిఖీ పూర్తయిన తర్వాత, పంచాయతీ కార్యదర్శి ల్యాండ్ డెవలప్‌మెంట్ ఫార్మాట్‌ను పూరించాలన్నారు.దీని ఆధారంగా, టెక్నికల్ అసిస్టెంట్ అంచనాను సిద్ధం చేయడం జరుగుతుందని, ఎంజెరేజ్ చట్టం ద్వారా నిర్దేశించబడిన విధంగా లబ్ధిదారుల వారీగా ప్రతిపాదిత పనులను సంబంధిత గ్రామసభలలో ఆమోదించి, పనులు చేపట్టాలని అన్నారు.ఈ గూగుల్ మీట్‌లో సీఈఓ జితేందర్ రెడ్డి,డిఆర్డిఓ.రవిందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఆర్జీయూకేటీ అభివృద్ధికి చర్యలు -మంత్రి జూపల్లి కృష్ణారావు

**ముధోల్,సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

బాసర ట్రిపుల్ ఐటిని (ఆర్జీయూకేటీ) మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.బుధవారం బాసర పర్యటనలో భాగంగా క్యాంపస్‌ను సందర్శించి సుమారు రూ.1.7 కోట్ల విలువైన మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. విద్యార్థులతో ముఖాముఖి సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.శారీరకంగా,మానసికంగా దృఢంగా తయారవ్వాలన్నారు. భరతనాట్యం,కూచిపూడి,సంగీతం, సాహిత్యం వంటి విభాగాల్లోనూ విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. ట్రిపుల్ ఐటికి అవసరమైన నిధులు సమకూరుస్తామని తెలిపారు. విద్యార్థులకు సమస్యలకు సానుకూలంగా స్పందించిన మంత్రి, పరిష్కరించగలిగిన వాటిని వెంటనే చర్యలు తీసుకుంటానని, మిగతావి సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు.

### సమస్యలు సహజం.. అధిగమించాలి

నేటి యువత చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు . జీవితంలో ఒడిదొడుకులు సహజమని




విఫలమైతే ఆగిపోవడం కాదు మళ్లీ లేచి నిలబడాలంటూ విద్యార్థులను ప్రేరేపించారు.మొబైల్ ఫోన్లలో మునిగితేలుతూ విలువైన సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు.పండగలు, ఆటపాటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని కోరారు.బాసర ట్రిపుల్ ఐటి సాంస్కృతిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.1 కోటి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో విద్యార్థులకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు.విద్యార్థులతో భోజనం చేసి, కొత్త యూని ఫామ్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, విద్యార్థులకు అన్ని విభాగాల్లోనూ నాణ్యమైన విద్య, వసతులు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే పలువురు విద్యార్థులు అగ్రగామి సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

## భైంసాలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**భైంసా టౌన్,సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణం లోని విశ్రాంతి భవనం ముందర ఐలమ్మ వర్ధంతి రజక సంఘం జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూల మాలలు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ కుల వృత్తిని చేసుకుంటూ వ్యవసాయం చేసింది ఐలమ్మ విసునూరు దొర పెత్తనాన్ని ప్రశ్నించి పోరాడిందితెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర వహించారు.తన భర్త కుమారులు జైలు పాలైన వెనుకడుగు వేయకుండా పోరాటం చేసింది.ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడం దొర ఎవడు అని ప్రశ్నించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని వారు కొనియాడారు.ఇలాంటి మహనీయుల ను కొందరు దుర్మార్గులు విచక్షణ కోల్పోయి అవమాన పరుస్తున్నారు. అలాంటి వారిపై చట్ట తగు చర్యలు తీసుకోవాలని విగ్రహాలకు ప్రభుత్వం పూర్తి స్థాయి లో రక్షణ కల్పించాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు సుంకేట శ్రీనివాస్, సాయినాథ్, గడ్డం భూమన్న, బాబు దళిత సేన నాయకులు యశ్వంత్ బాన్సోడే, రాజు, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ తీసుకున్న మహిళలకు రాత పరీక్షలు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

శ్రీరాంపూర్ కాలనీలోని సిఈఆర్ క్లబ్, నస్పూర్ కాలనీలోని సేవా భవన్ లో సింగరేణి సేవా సమితి వారి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ డిటిపి వంటి వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ తీసుకున్న మహిళ అభ్యర్థులకు వ్రాత



పరీక్షలు నిర్వహించడం జరిగింది. వృత్తి శిక్షణ తీసుకున్న మహిళలు 619 మందికి గాను 530 మంది బుధవారం వ్రాత పరీక్షలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమరాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మునిగంటి ఉమరాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలు అధిక సంఖ్యలో వృత్తి శిక్షణ కోర్సులను నేర్చుకొని ఈరోజు పరీక్ష రాయడానికి వచ్చిన వారందరికీ శుభాభినందనలు తెలియజేశారు. వారు నేర్చుకున్న కోర్సులలో వారి యొక్క నైపుణ్యం పరీక్షల ద్వారా తెలుస్తుందని, మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి ఉపయోగ పడుతాయని, అలాగే వారు ఉపాధి పొంది నలుగురికి ఉపాధి కల్పించాలని కోరారు. మహిళలు ఆసక్తితో 2025-26 ఆర్థిక సంవత్సరంలో కూడా సేవా సమితి ద్వారా వివిధ కోర్సులను నేర్చుకోవాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ మురళి, సింగరేణి సేవా సమితి చీఫ్ కోఆర్డినేటర్ హైదరాబాద్ డి ఎస్ శివకుమార్, సేవా సెక్రటరీ కొట్టే జ్యోతి, శిక్షకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

**కాసిపేట, బుధవారం 10, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధకృష్ణ బుధవారం కాసిపేట 1 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్‌లో పనులను పర్యవేక్షించారు. సంస్థ మొక్క లక్ష్యాలను, ఉత్పత్తి, ఉత్పాదకతలను,రక్షణ కూడిన ఉత్పత్తి తీసి సంస్థకు మంచి పేరు తీసుకురావడంలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని అన్నారు. ఆలోచించి,ఓపికతో అనుభవము కలిగిన వారి సలహాలతో పని చేయాలని,మందమర్రి ఏరియాలో కాసిపేట1గని మంచి ఉత్పత్తిని తీసుకురావాలని అన్నారు.గతంలో తాను కాసిపేట గనిలో పనిచేసినప్పుడు ప్రతి ఒక్కరు సమిష్టిగా పని చేసి లక్ష్యాన్ని అందిగామించేవారమని, ఉత్పత్తి తీసుకురావడానికి అందరు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. క్రమశిక్షణకు కాసిపేట ఉద్యోగులు ప్రతీకగా నిలిచారని అన్నారు. సరైన పని ముట్లను ఉపయోగించి,నైపుణ్యతతో పని చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి నుండి హెల్మెట్ పెట్టుకునిరావాలని,గనిలో రక్షణలో పని చేయాలని అప్పుడే అందరు సంతోషంగా ఉండడం వల్ల ఆర్థికంగా కూడా బలంగా ఉంటామని అన్నారు.మందమర్రి గ్రూపు ఏజెంట్ డి రాంబాబు మాట్లాడుతూ సంస్థ ఇచ్చిన ఉత్పత్తి లక్ష్యం చేరుకోవడానికి అందరం కృషి చేయాలని అన్నారు.మేనేజర్ సతీష్ మాట్లాడుతూ కంపెనీ ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవడానికి కృషి చేస్తామని, ఈ కార్యక్రమంలో కాసిపేట సేఫ్టీ అధికారి నిఖిల్ అయ్యర్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,అండర్ మేనేజర్ హిమాలయ, సంక్షేమాధికారి మీర్జా గౌస్ జీషాన్,సర్వేయర్ ప్రభాకర్,ఖాన్‌తదితరులు పాల్గొన్నారు.



## ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి: ఏటి రాజేశ్వర్

**మామడ,సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మామడ మండల రజక సంఘం అధ్యక్షుడు ఏటి రాజేశ్వర్ అన్నారు. మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని రజక కులస్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఇందులో మాజీ సర్పంచ్ బాపయ్య, నాయకులు సహదేవ్, సుధాకర్, రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి సాగు చేస్తున్న ఇద్దరిపై కేసు నమోదు



**వాంకిడి సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

పత్తి చేసులో గంజాయి సాగు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఆర్లీ గ్రామ శివారులో గల పత్తి చేసులో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నారనే సమాచారంతో సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పెరకవాడకు చెందిన ఆకిరెడ్డి పోచయ్య అనే వ్యక్తి చేనులో 8 గంజాయి మొక్కలు, ఆర్లి గ్రామానికి చెందిన కావుడె బాజీరావు చేనులో 11 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. మొక్కలను స్వాదీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### అన్నా.. అని పలకరిస్తే చాలు

## నేనున్నానంటూ తిరిగి పలకరిస్తాడు

### - ఎవరో కాదు ఓ ప్రముఖ భగీరథ కాంట్రాక్టర్

**జన్నారం, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

అన్నా అని పలకరిస్తే చాలు నేనున్నానంటూ చిరునవ్వుతో పలకరిస్తాడు.. కష్టసుఖాలు తెలుసుకుంటాడు. తోచిన సహాయాన్ని అందిస్తాడు, అతన్ని జన్నారం మండల ప్రజలే కాదు కడెం, దస్తురాబాద్, ఖానాపూర్ మండల ప్రజలకు సైతం ఓ దేవునిగా కొలుస్తారు. ఆయన ఎవరో కాదు జన్నారం



మండలం బాదంపల్లి శివారులో ఆస్తులున్నప్పటికీ హైదరాబాదులో నివాసం ఉంటూ, సమయం దొరికినప్పుడల్లా వచ్చి కష్టసుఖాలు పంచుకునే వ్యక్తి ప్రముఖ మిషన్ భగీరథ కాంట్రాక్టర్ మాదాడి పూర్ణచందర్ రావు. ఆయన జన్నారం మండల కేంద్రానికి వచ్చినట్లు సమాచారం అందితే చాలు ఆయన వద్దకు తండోపతండాలుగా వెళ్లి కలుస్తుంటారు. కొన్ని మండలాలలో ఆలయాలను సైతం సొంత ఖర్చులతో నిర్మించడం, బతుకమ్మ, వినాయక చవితి తదితర పండగల సమయంలో వేలాది రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రజలు నాడీలో నిలిచిపోయారు. అంతేకాకుండా ఆయన పేరుతో జన్నారం మండలం పొనకల్ పంచాయతీ పరిధిలో గల గాంధీ నగర్ కాలనీకి చెందిన ముదుగు

కృపాకర్ అనే వ్యక్తి పిసిఆర్ ఫౌండేషన్ పేరుతో అనేక కార్యక్రమాలకు ఆర్థిక సహాయంతో పాటు నిరుపేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మూడు నెలల పాటు చలివేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మంగళవారం జరిగే వారసంతలో మజ్జిగ సైతం అందించి అండగా నిలుస్తున్నారు. అలాంటి కాంట్రాక్టర్ ను మండల ప్రజలు కొలుచుకుంటున్నారు. కష్టాల్లో ఉన్నానంటే కన్నీళ్లు తుడుస్తూ తనను నమ్మే ఎవరైనా సరే ఇది చేయాలి అని అంటే సహకారం అందిస్తాడు. గుడి కడుతామంటే దేవుడి కోసం సేవ చేసే భాగ్యం వచ్చిందని భావిస్తాడు. అతను అందరికీ అండ.. అతనికి దేవుడే అండ.కడు పేదరికంలో ఉన్న పేదలకు ఏదైనా తోడవ్వాలని చెబితే చేతనైన సహాయం అందిస్తాడు. అన్నీ ఉన్న అహం లేదు. నా అనుకున్న వాళ్ల కోసం హోదా అనేది చూడడు. ఉంటే కుర్చీ మీద, లేకుంటే భూమాతను ముద్దాడి నేల మీదే కూర్చుంటాడు. అన్నిటికంటే మించి ఆకలి ఉందంటే అన్నపూర్ణ దేవిలా ఆకలి తీరుస్తాడు. సమాజంలో ఎంతో మంది కోట్లు సంపాదిస్తున్న వారు ఉన్నారు కానీ మాదాడి పూర్ణ చందర్ రావు ఆ కోవలోకి రాడు. అతని సంపాదనకు కొదువ లేదు కానీ సంపాదించిన దాంట్లో నుంచి కొంత పేదలకు సహాయం చేయాలని ఆలోచనతోనే ముందుకు సాగుతున్నారు. ఇలాంటి వ్యక్తిని తాము ఎన్నటికీ మర్చిపోమని మండల ప్రజలు ఖరాఖండిగా చెబుతున్నారు ఆయనను ఒక దేవునిలా కొలుచుకుంటున్న మండల ప్రజలు.

### డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం వృద్ధులకు దోమతెరల పంపిణీ

**చింతలమానేపల్లి, సెప్టెంబర్ 10, సూర్య మెజర్ న్యూస్:** మండలం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి జుమిడి సాగర్ ఆధ్వర్యంలో డబ్బా గ్రామపంచాయితీ చెందిన వృద్ధులకు దోమతేరల పంపిణీ చేయడం జరిగింది. దోమా కాటు నుండి మలేరియ, డెంగ్యూ రోగాలు రాకుండా గ్రామంలో 20 కుటుంబాలకు బుధవారం దోమతేరాల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు బండ శేఖర్, గ్రామ అధ్యక్షుడు కొమురం నగేశ్, ఉపాధ్యకుడు రామ్టెంకి నాగరాజ్,యువనాయకులు మున్నా, రాకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు చేపలు పట్టే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మత్స్యకారులు చేపలు పట్టే పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అడ గ్రామంలో మత్స్యశాఖ





ఆధ్వర్యంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ సౌజన్యంతో మత్స్యకారులకు బోటు, వలలు, టార్చ్ లైట్ లు, ఇతర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్యకారులకు అందిస్తున్న ఐరన్, ధర్మకోల్, ప్లాస్టిక్ బోట్లు, వలలు, టార్చ్ లైట్ లను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విజయ వాహిని, చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్ట్ వారు చేపలు పట్టే వారికి అత్యాధునిక పరికరాలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పరికరాలను మత్స్యకారుల కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం మత్స్యకార కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద వివిధ వ్యాపారాలు నిర్వహించేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని, చేపలు పట్టి మార్కెట్ కు తరలించేంత వరకు స్టోరేజ్ కొరకు యంత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. నూతన పద్ధతిలో చేపల వేట నిర్వహించాలని తెలిపారు. అనంతరం పత్తి సాగులో మేలైన యాజమాన్య



పద్ధతుల సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సి. ఈ. ఓ., సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**కాసిపేట, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని ముత్యంపల్లి గ్రామానికి చెందిన అక్షిత ను ఇటీవల



వీది కుక్కలు గాయపరచగా విషయం తెలుసుకున్న కాసిపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రత్నం ప్రదీప్ స్పందించి సామాజిక మాధ్యమాలలో చిన్నారి అక్షిత కి సహాయం చేద్దాం అని అందరు చేయూతనివ్వాలని ఒక సందేశం పంపడంతో వెంటనే స్పందించిన తన సన్నిహితులు తమకు తోచినంత సహాయం చేశారు. మొత్తం రూ. 40,000 లను బుధవారం అక్షిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం ప్రదీప్ మాట్లాడుతూ తాను ఇచ్చిన ఒక్క సందేశంతో ముందుకు వచ్చి సహాయం చేసిన తన మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సహాయం చేసిన దాతలు, మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన

### రాథోడ్ శ్రావణ్ కు ఘన సన్మానం

**గుడిహత్నూర్, సెప్టెంబర్ 10 మేజర్ సూర్య న్యూస్**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గుడిహత్నూర్‌లో విధులు నిర్వహిస్తూ ఇటీవల సహాయ ఆచార్యునిగా పదోన్నతి పై ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ ఆదిలాబాదుకు వెళ్లినా రాథోడ్ శ్రావణ్ కు గుడిహత్నూర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను భోధన,బోధనేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. పదోన్నతి పొందిన రాథోడ్ శ్రావణ్‌కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి పదోన్నతి, సహజమని అన్నారు.రాథోడ్ శ్రావణ్ తన యొక్క విధి నిర్వహణలో భాగంగా విద్యార్థిని విద్యార్థులను నాణ్యమైన విద్యను భోధిస్తూ,అంకిత భావంతో విధులు నిర్వహించారని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.



## వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

### - సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ ఎరుకల నారాయణ

**మావల,: సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ వినియోగాదారుల పరిష్కర వేదిక (సీజీఆర్ఎఫ్) చైర్‌పర్సన్ ఎరుకల నారాయణ అన్నారు. మంగళవారం మావల మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో సౌత్, నార్త్, మావల, ఆదిలాబాద్ రూరల్, టౌన్ త్రీ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ టౌన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ముందుగా ఆయా డివిజనల్ పరిధిలోని డీఈ, ఏఈ, ఏవోలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. విద్యుత్ కనెక్షన్‌లు అందించడంలో జాప్యం చేయడం, సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పలువురు అధికారుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తీరు మార్చుకోకపోతే సీఎండీ దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టెక్నికల్ సమస్యలు ఉన్నట్లు చాలా మంది వినియోగదారులు తమకు ఫిర్యాదు చేస్తున్నారని, వాటిని వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. విద్యుత్ పట్ల రైతులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండరని, వారికి అవగాహన కల్పించి విద్యుత్ సరఫరా సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. రైతుల వ్యవసాయ పొలాలకు విద్యుత్ కనెక్షన్‌లు అందించేందుకు ఈస్టిమెంట్‌లలో తేడాలు కనిపిస్తున్నాయని, రైతులు లక్షలాది రూపాయలు ఎలా కట్టుకుంటారన్నారు. అలాంటి తేడాలు లేకుండా ఎంత అవసరముంటుందో అంతే ఈస్టిమెంట్‌లు వేయాలన్నారు. రైతులు కెపాసిటర్‌లు బిగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కొంత మంది వినియోగదారులకు వారు వాడిన విద్యుత్ కంటే ఎక్కువ బిల్లులు వస్తున్నాయని, అలా రాకుండా ఎప్పటికప్పుడు ఆసమస్యను పరిష్కరించాలన్నారు. ఇదిలా ఉండగా పలువురు విద్యుత్ వినియోగదారులు వారి సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ ఒక్కొక్క సెక్షన్ పరిధిలో 21వేల విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల ఫోరం ఉందన్నారు. రైతులకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కృషి చేస్తున్నామన్నారు. బిల్లుల విషయంలో చాలా టెక్నికల్ సమస్యలు ఉన్నాయన్నారు. బిల్లులలో కొంత అవకతవకలు జరిగిన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్య వచ్చిన తమల్ని సంప్రదించవచ్చాన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలో సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక సభ్యులు రామకృష్ణ, కిషన్, రాజగౌడ్, విద్యుత్ శాఖ సీఈ కేఆర్ చౌహన్, డీఈ ఈదన్న, ఏవోలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంగన్వాడి టీచర్పై చర్యలు తీసుకోవాలి

**వాంకిడి,సెప్టెంబర్ 10,సూర్య మేజర్ న్యూస్**

విధుల నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చిన్న బెండార గ్రామ ఆంగన్వాడి టీచర్పై చర్యలు చేసుకోవాలని ఆ గ్రామస్తులు బుధవారం ఐసిడిఎస్



కార్యాలయంలో ఏసిడిపివో ఉత్త ఫాతిమాకు వినతిపత్రం అందజేశారు. గత ఆరు నెలల నుంచి పిల్లలకు మధ్యాహ్న భోజనం పెట్టడంలేదని. సక్రమంగా విధులకు హాజరు కాకుండా గర్భిణులు. బాలింతలకు అందించాల్సిన సౌష్టిక ఆహారం అందించడం లేదని వినతి పత్రం ద్వారా విన్నవించారు. అంగన్వాడీ టీచర్ ను నిలదీసిన గ్రామస్తులపై కోపంగా మాట్లాడుతున్నారని, వెంటనే ఆ టీచర్ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ

**తలమడుగు సెప్టెంబర్ 10 సూర్యా మేజర్ న్యూస్:**

మనం కష్టపడి సంపాదించిన దాంట్లో నుంచి ప్రజలకు కొంత సేవ చేసే ఆలోచన ప్రతి ఒక్కరికి కలగాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని పల్సి బి గ్రామంలో గల



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తలమడుగు స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి వారి అమ్మానాన్నల పేర్లపై నోట్ బుక్కులు ,పెన్నులు, పెన్సిల్లు వాటితో పాటు స్కూల్ బ్యాగులను సైతం పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కాడే స్వామి మాట్లాడుతూ మా అమ్మ నాన్నలు ఉండుంటే వారికోసం ఎంతో కొంత మేము ఖర్చు చేసే వాళ్లమని ఆ ఖర్చు ఇప్పుడు విద్యార్థులకు వారి భవిష్యత్తు కోసం పెడుతున్నందుకు ఎంతగానో సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లలు కూర్చోవడానికి సరిపడా బెంచీలు లేవని హెడ్మాస్టర్ చెప్పగా యువ నాయకులు పిడుగు అభిరామ్ రెడ్డి హెడ్మాస్టర్ కోరిన కోరికను గాను త్వరలో బెంచీలను చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రవీందర్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ ప్రతిమ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ నేతుల గంగన్న, లక్ష్మణ్ ,లచ్చిరాం, ఆనంద్ రావు యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు

### - వైద్య నిపుణుల నియామకానికి చర్యలు
### - డివైసీఎంవో పాండురంగ చారి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఈ ప్రాంత కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ పాండురంగ చారి తెలిపారు. ఆస్పత్రిలో రోగుల తాకిడి పెరగడంతో పాటు ఇన్ పేషెంట్లు కూడా పెరుగుతున్నారన్నారు. ఆసుపత్రికి పూర్వవైవం తీసుకువచ్చేందుకు అన్ని విదాల కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వంద రోజుల్లో ఇక్కడ వైద్యనిపులను నియమించేందుకు ఏరియా జీఎం, సింగరేణి సీఎంఓ, కార్మిక సంఘాల, కార్మికుల సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ దృష్టికి ఈ సమస్యలు తీసుకు వెళుతున్నట్లు తెలిపారు. కార్మికులకు అందుబాటులో ఉండి ఆసుపత్రి అభివృద్ధికి ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక చేస్తున్నట్టు తెలిపారు.



# విద్యార్థులు ప్రొజెక్టర్ ను సద్వినియోగం చేసుకోవాలి





### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు ప్రొజెక్టర్ ను సద్వినియోగం చేసుకొని ఏకాగ్రతతో చదువుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా ఇన్చార్జి విద్యాధికారి దీపక్ తివారి, భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి సరస్వతి దేవి చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ సంస్థ వారు గత సంవత్సరం



మొబైల్ సైన్స్ ల్యాబ్ వాహనాన్ని అందజేశారని, ఈ సంవత్సరం జిల్లాలోని 10 మండలాలలో ఒక్కొక్క పాఠశాలకు ప్రొజెక్టర్ లను అందజేశారని తెలిపారు. ఈ ప్రొజెక్టర్ ద్వారా అందించే విద్యా బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పాఠశాలలలో చదువు పూర్తి చేసుకుని బయటికి వెళ్లిన తరువాత జ్ఞానాన్ని పొందాలని తెలిపారు. కేవలం ఉత్తీర్ణుల అయినంత మాత్రాన సరిపోదని, సమాజం, సాంకేతిక రంగం వైపు అడుగు వేయాలని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, భారత్ ఎలక్ట్రానిక్ లిమిటెడ్ ప్రతినిధు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్

**మంచిర్యాల,సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి జిల్లాలో జరగనున్న యు.డి.ఐ.డి./ సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15,18,22, 23 తేదీలలో లోకో మోటర్, 16వ తేదీన సికిల్ సెల్,17,24 తేదీలలో వినికిడి లోపం, 25వ తేదీన మానసిక ఆరోగ్యం/మేథో వైకల్యం, 26వ తేదీన తక్కువ దృష్టి/దృష్టిలోపం సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల దివ్యాంగులు శిబిరానికి హాజరు అవుటకు ముందు మీ -సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని సంబంధిత పత్రాలతో ఆయా తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## ఓపెన్ హార్ట్ సర్జరీ అయిన కార్మికునికి అండర్ గ్రౌండ్ లో పనిచేసేందుకు ఫిట్ ఇచ్చిన సీఎంవో

### - విధులు నిర్వహిస్తూ శాంతిఖని
### - గనిలో కుప్పకూలిన కార్మికున్ని ఆస్పత్రికి తరలింపు.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

గుండెజబ్బుతో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న ఓ కార్మికునికి ఓపెన్ హార్ట్ సర్జరీ కాగా ఆ కార్మికుడికే భూగర్భగనిలో దిగేందుకు సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఆసుపత్రి వైద్యులు ఫిట్ ఇచ్చారు. దీంతో ఆ కర్మికుడు జెనరల్ మజ్దూర్ కార్మికుడు చెన్నూరి ప్రదీప్ బుధవారం శాంతిఖని గనిలో దిగి ఉదయం తొమ్మిది గంటల సమయంలో గనిలోని 43 వ లెవెల్లో చైర్ లిఫ్ట్ వద్ద మరో కార్మికునితో కలిసి ఆయిల్ డ్రం నెట్టు కుంటూ పోతున్నారు. అదే సమయంలో ఛాతిలో నొప్పి వచ్చి ఒకే సారి కుప్పకూలి పడి పోయాడు. దీంతో తోటి కార్మికులు ప్రదీప్ ను వెలుపలకు తీసుకువచ్చి అక్కడ నుంచి వెంటనే బెల్లంపల్లి సింగరేణి ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతోమంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని బొగ్గుగనిలో బుధవారం మొదటి షిఫ్ట్ లో పనిచేస్తున్న జెనరల్ మజ్దూర్ కార్మికుడు చెన్నూరి ప్రదీప్కు ఛాతిలో నొప్పి రావడంతో గనిలోనే కుప్పకూలాడు. గమనించిన తోటి కార్మికులు గని వెలుపలకు తీసుకువచ్చి బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కొరకు ప్రదీప్ ను రామకృష్ణపుర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కార్మికుని ఘటనపై మందమర్రి జిఎం ఎన్ రాధాకృష్ణ, ఎస్ ఓటు జీఎం విజయ ప్రసాద్లు ఆరా తీశారు. కార్మికునికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన క్షేమంగా ఉన్నట్టు వారు పేర్కొన్నారు.



## నిర్మల్ జిల్లాలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ముధోల్ సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్.**

బాసర మండలంలో ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఉమ్మడి



ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. రైతులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. దెబ్బతిన్న పంట లను పూర్తిస్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టపరిహారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## మినీ ట్యాంక్ బండ్ లేక్ వ్యూ పాయింట్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి.

**నిర్మల్ సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన లేక్ వ్యూ పాయింట్ ను బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ (జిల్లా ఇన్ చార్జి మంత్రి) జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిర్మల్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు వినోదం, విశ్రాంతి కలిగించేలా లేక్ వ్యూ పాయింట్ ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. పర్యాటక అభివృద్ధి, పచ్చదనం పెంపు, పట్టణ సుందరీకరణ దిశగా ఇటువంటి ప్రాజెక్టులు కీలకమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



## సేవా మార్గమే మనిషిని పరిపూర్ణంగా మారుస్తుంది

### - చింతపండు సత్తయ్య

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్:**

అన్ని ప్రాణులలో కెల్ల మానవుని జన్మ ఉత్తమమైనదని సాటి ప్రాణి పట్ల కరుణ, దయార్ద్రహృదయం కలిగి ఉండాలని సర్ సత్యసాయి సేవా సంస్థల కార్యవర్గ సభ్యులు చింతపండు సత్తయ్య అన్నారు. మండలంలోని పలు ఉన్నత పాఠశాలల్లో బుధవారం మానవుని పరిపూర్ణ జీవనం లో కృతజ్ఞత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో




ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ప్రాణి తాను బతుకాలంటే ప్రకృతి లోని మరో జీవి పై తప్పనిసరిగా ఆధారపడితేనే మనుగడ సాగిస్తుందని తెలిపారు. ఈ విధమైన పరస్పర సహకారం కోసం కృతజ్ఞతను కలిగిఉండాలని అన్నారు. అనంతరం ఖానాపూర్, సుర్జాపూర్,ఖానాపూర్ బాలికలు, ఖానాపూర్ ఆశ్రమ బాలికలు,మస్కాపూర్ కెజిబివి,సత్తెనపల్లి,బీర్నంది ఉన్నత పాఠశాలల్లో ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏంఇఓ సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు, మునీందర్, జివిఎల్వి ప్రసాద్ లు, ఉపాధ్యాయులు కుర్ర శేఖర్,వెన్నం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన రీజనల్ జాయింట్ డైరెక్టర్

**కాగజ్నగర్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో విద్యాశాఖకు సంబంధించిన ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్. జే .డి. ) సత్యనారాయణ రెడ్డి కాగజ్నగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్రోల్ పంపు పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు డిజిటల్ తరగతుల ద్వారా అధునాతనమైన



విద్యను అందించాలని, విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగేలా పాఠ్యపుస్తకాలు, గ్రంథాలయాల పుస్తకాలను ప్రతిరోజు అరగంట పాటు గట్టిగా చదవడం అలవాటు చేయాలని, పదవ తరగతి విద్యార్థులకు ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్, పెంచికలపేట మండల విద్యాధికారి తోట రమేష్ బాబు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, ప్రమీల దేవి, చంద్రశేఖర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తేజాపూర్ లో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి నివాళులర్పించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ సెప్టెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తేజాపూర్ గ్రామంలో రజక సంఘం నాయకులు సాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరైనారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా సాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా వర్ధంతి జరిపిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఉన్నారు. రజక సంఘం నాయకులతో కలిసి మొక్కను నాటారు. అనంతరం ఎమ్మెల అనిల్ జాదవ్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మఅని అన్నారు. చిట్యాల ఐలమ్మ గా ఉన్న పేరును ఉద్యమాలతో సాకలి ఐలమ్మగా గుర్తింపు పొందారని అన్నారు. అలాగే తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీర వనిత అని సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ శక్తి ధైర్యశాలిగా పేరు పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, ప్రతాప్ సింగ్,జీవన్ రెడ్డి, జంగంపల్లి రమేష్, దశరథ్, ప్రదీప్ పద్మనాభం రెడ్డి, శేఖర్, శోభన్ రెడ్డి, విలాస్ అర్జున్,గంగయ్య, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రత -షి టీం భాధ్యత- షి టీం ఎస్ఐ హైమ

**మంచిర్యాల టౌన్, సూర్య మేజర్ న్యూస్:**

మహిళల భద్రత –షి టీం భాధ్యత ని షి టీం ఎస్ ఐ హైమ అన్నారు.బుధవారం మంచిర్యాల షీ టీమ్ ఇంచార్జి ఎస్ ఐ హైమ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిమ్స్ జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ హైమ మాట్లాడుతూ మహిళల భద్రత,ఆన్లైన్ మోసాలపై,యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన,ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని కోరారు.వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్,ప్రధాన చౌరస్తాలో,జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు భయపడకుండా 6303923700



నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు.ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.అత్యాశకు పోయి సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని అన్నారు.వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు.ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు శ్రవణ్,నతీష్,జ్యోతి,శ్రీలత,శైలజ, కళాశాల ప్రిన్సిపాల్ శైలజ,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడే గజేందర్ ను కలసిన ముక్రా (భి)గ్రామస్తులు

**నేరడిగొండ సెప్టెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో బుధవారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ ను ముక్రా (భి) గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను



ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ తప్పకుండా దశలవారీగా సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని గ్రామస్తులకు తెలిపారు. గజేందర్ ను కలిసిన వారిలో అడోవ్ ప్రకాష్, డాక్టర్ సునీల్, పరమేశ్వర్, హుస్సేన్ ఖాన్, స్వామి సాయినాథ్, సంతోష్, కరుణ్, విజయ్, దీపక్, రాజు తరుణ్,పాండే, ప్రకాష్, సందీప్ శివాజీ, ముస్తఫా మహిబ్బు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

### భారత నావికాదళం ఆయుధాలు

## దొంగతనం చేసిన నేవీ కానిస్టేబుల్ తో సహా అతడి సోదరుణ్ణి అరెస్ట్ చేసిన ముంబై క్రైమ్ పోలీసులు

**కాగజ్నగర్, సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం, ఎలుకపల్లి గ్రామానికి చెందిన దుబ్బల రాకేష్ (తండ్రి రమేష్, వయసు: 22 సంవత్సరాలు) 2023లో భారత నావికా దళంలోఉద్యోగం సంపాదించి, 2025 ఫిబ్రవరి వరకు ముంబైలోని నావికా దళ శాఖలో విధులు నిర్వహించాడు. అనంతరం బదిలీపై కేరళ రాష్ట్రం ఎర్నాకులంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. అతను చేస్తున్న ఉద్యోగ అనుభవంతో, తన క్రిమినల్ ఆలోచనతో సోదరుడి సహకారంతో ఆయుధాలను దొంగిలించాడు. సెప్టెంబర్ 6వ తేదీన రాకేష్, ముంబైలోని నావి కేంద్రానికి వెళ్లి తన వాక్యాతుర్యంతో, తన తెలివితేటలు ప్రదర్శించి అక్కడి సెంట్రీ స్థలం నుండి తన సొంత సోదరుడు ఉమేష్ సహకారంతో ఒక ఇన్సాస్ ఆయుధం, 3 మ్యాగ్జిన్లు, 40 రౌండ్ల బుల్లెట్లు అక్రమంగా దొంగిలించారు. అనంతరం వీరు తమ స్వగ్రామమైన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలంలోని ఎలకపల్లి గ్రామానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపిన ముంబై క్రైమ్ పోలీసులు ఆధారాలను సేకరించి, నిందితులు రాకేష్, ఉమేష్ లను ఈ రోజు బుధవారం వేకువజామున వారి స్వగ్రామంలో అరెస్టు చేశారు. వారి వద్ద నుండి ఇన్సాస్ ఆయుధం, 3 మ్యాగ్జిన్లు మరియు 40 బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి కొమరం భీమ్ జిల్లా పోలీస్ అధికారులు తమ సంపూర్ణ సహకారం అందించారు. ఈ కేసులో ముంబై క్రైమ్ పోలీసులకు సహకరించిన కాగజ్నగర్ రూరల్ సిఐ కుమారస్వామి, పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్ మరియు ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ, దేశ భద్రతకు సంబంధించిన ఆయుధాల దొంగతనం వంటి ఘటనలు అత్యంత తీవ్రమైన నేరాలు. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ. సమాజ భద్రత కోసం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తెలిపారు.

## సంస్కృతి, సాంకేతికతలకు కాణాచి ఆర్జీయుకేటీ

**ముధోల్ సెప్టెంబర్ 10, సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లికృష్ణారావు జిల్లా పర్యటనలో భాగంగా ఈ రోజు బాసర మండలంలో ఆర్జీయుకేటిని సందర్శించారు. ఈ సందర్భంగా బాలికల వసతి గృహంలో పలు పునర్నవీకరణ పనులకు శంఖుస్థాపన చేయడం జరిగింది. అనంతరం విద్యార్థి గతివిధి కేంద్రంలో (సాక్) విద్యార్థులతో సమావేశమై ఆర్జీయుకేటిలో విద్యార్థుల పురోభివృద్ధిని, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపకులపతి ప్రొ. ఏ. గోవర్ధన్ విశ్వవిద్యాలయ పురోగతిని విడమరచి చెపారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ తమ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం






పనిచేస్తున్నదని తెలిపారు. ఆర్జీయుకేటికి పునర్వైభవాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఎటువంటి గడ్డుపరిస్థితుల్లోనైనా విద్యార్థులు ఆత్మస్థైర్యం కోల్పోకూడదని వారెప్పుడూ ధైర్యం, మానవత్వం, పట్టుదలను విడువరాదని, చదువంటే మనిషి తనను తాను సంస్కరించుకునే ఉత్తమ మార్గమని తెలిపారు.విద్యార్థులు చక్కగా చదువుకొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. సాంకేతికత మన వృద్ధికి కారణమవ్వాలే తప్ప అది మనకు ప్రతిబంధకంగా మారకూడదని మొబైల్ మాయలో పడి జీవించడం మరచిపోవద్దని సూచించారు. చివరగా విద్యార్థులకు ఏకరూప దుస్తుల (యూనిఫాం) వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యేలు జి. విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్, మాజీ మంత్రివర్యులు వేణుగోపాలచారి, ఇంద్రకరణ్ రెడ్డి, ఎం.ఎల్.సి. దండే విఠల్, ఎం.పి. నగేశ్, జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, వివిధ జిల్లాధికారులు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. ఏ. గోవర్ధన్, ఓ.ఎస్.డి. ప్రొ. ఇ. మురళీదర్శన్, వివిధ విభాగాధిపతులు, బోధనా, బోధనేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సభను విజయంతం చేసారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**సోన్ సెప్టెంబర్ 10 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత అని అన్నారు. తెలంగాణ కొరకు సాయిధ పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు సాయన్న, లింగన్న, వినోద్ కుమార్, నాయకులు అంబేకర్ ప్రసాద్, సాయి, అజార్, పుట్టి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



